## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ బదిలీ

### -ఎన్నికల కమిషన్ సూచనలతో వేటు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 11, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న అమోయ్‌కుమార్ బదిలీ అయ్యారు. ఎన్నికల కమిషన్ సూచనలతో మేడ్చల్ కలెక్టర్ అమోయ్‌కుమార్ బదిలీ అయినట్లు చెప్పవచ్చు. పలువురు జిల్లాల కలెక్టర్ల, ఎస్‌పిల, కమిషనర్ల బదిలీలతో పాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ కూడ బదిలీ అయ్యారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో నాలుగు జిల్లాల కలెక్టర్లు మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, నిర్మల్ వారు బదిలీ కావటం జరిగింది. దీనిలో భాగంగ మేడ్చ ల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సైతం బదిలీ వేటు పడిందని చెప్పవచ్చు. అయితే బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అమోయ్‌కుమార్ ఎన్నికల సందర్భంగ పలు సమావేశాలను నిర్వ హించారు. బుధవారం సాయంత్రం ఆలస్యంగ కలెక్టర్ల బదిలీల విషయం తెలిసింది. మరీ మేడ్చల్ జిల్లాకు నూతన కలెక్టర్ ఎవరు నియమితులు అవుతారన్నది తెలియాల్సి ఉంది. కలెక్టర్ అమోయ్ కుమార్‌కు కూడ బదిలీ అయినా పోస్టింగ్ ఎక్కడ అనేది తెలియాల్సి ఉంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత బదిలీ కావటం ఈ విషయం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ కలెక్టర్ బదిలీ విషయం చర్చనీయాంశంగ మారింది.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## అక్రమంగా నిలువ పెట్టిన మద్యం పట్టివేత

**ధారూర్ అక్టోబర్11,ప్రభాతవార్త :**



అక్రమంగా నిలువ పెట్టిన మద్యాన్ని ఎస్సై సంతోష్ కుమార్ బుధవారం పట్టు కున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ మండలంలోని ధారూర్ గ్రామంలో ప్రతాప్ రెడ్డి,సుదర్శన్ గౌడ్,మోమిన్ కుర్ద్ గ్రామంలో వెంకటేష్ గౌడ్ దుకాణంలో అక్రమంగా మద్యం నిలువ ఉంచి విక్రయి స్తున్నట్లుగా సమాచారం అందుకున్న ఎస్ ఐ సంతోష్ కుమార్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా మొత్తం 21 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని డబ్బులు కానీ మద్యం కానీ తరలిస్తే చర్యలు తప్పవని ప్రజలకు హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఓట్లు వేయాలి

**-కాంగ్రెస్, బిజెపిలకు అభ్యర్థులు లేరు**

**-మేడ్చల్‌లో తనకు ఎదురులేదు**

**-పింఛన్ డబ్బులు పెంచుతాం, గ్యాస్ ధర తగ్గిస్తాం : మంత్రి**

**-బీఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు**



చౌదరిగూడలో బీఆర్ఎస్‌పార్టీ చేరికల కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో బుధవారం ఎంపిటిసి-2 పుకలంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యురాలు పులకంటి సంయుక్త, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పులకంటి రాజశేఖర్‌రెడ్డిలు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి అధికారపార్టీలో చేరారు. చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో వారు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. నారపల్లి-కొర్రెముల రోడ్డు వద్ద ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌పార్టీ నేతలు, కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తల నినాదాలు, బ్యాండ్‌మేళాల మధ్య బాణాసంచా కాల్చుతూ వెంకటాద్రిటౌన్‌షిప్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యురాలు సంయుక్త, మాజీ వార్డుసభ్యురాలు మంద లక్ష్మమ్మ, రాజశేఖర్‌రెడ్డిలతో పాటు వివిధ కాలనీ నుంచి మహిళలు, దళిత, యువజన సంఘాల సభ్యులు దాదాపు 350 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. సర్పంచ్‌గా పోటీ చేసిన పులకంటి పద్మావతీ, నాయకులు నాగేశ్, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, సదానందం, ప్రమీల, విజయలక్ష్మి, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, శైలజ, కైసర్, సరిత, మమత, లక్ష్మిప్రసన్న, నరేశ్, పవన్ తదితరులు చేరగా వారికి మంత్రి గులాబి కండువాలు కప్పి పార్టీకి ఆహ్వానించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తనపై పోటీ చేసే సత్తా ఎవరికి లేదని కాంగ్రెస్, బిజెపిలకు అభ్యర్థులు లేరని తనకు తిరుగు లేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో అతి పెద్ద గ్రామం చౌదరిగూడ అని 65 కాలనీల్లో 20 వేల దాకా ఓటర్లు ఉన్నారని ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రూ.17 కోట్లతో నారపల్లి నుంచి ఎదులాబాద్ వరకు రోడ్డు అభివృద్ధి చేశామని, చౌదరిగూడలో భారీ నీటి సంపు నిర్మిస్తున్నామని ప్రజలందరికి కృష్ణాజలాలు అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, బిజెపి అధికారంలోకి రాదని ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గుచూతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంతో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆసరా పింఛన్ల డబ్బులు పెంచడం, గ్యాస్ సిలిండర ధరలను పెంచాలని నిర్ణయించామని సీఎం ప్రకటిస్తా_రని పేర్కొన్నారు. 3వ సారి ప్రజలు బీఆర్ఎస్‌పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తిరిగి అధికారంలోకి తీసుకువస్తే ప్రజారంజకమైన పరిపాలన అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, సర్పంచులు బైరు రమాదేవి, ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కొంతం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని యాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియా నాయక్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేశ్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పాలడుగు సందీప్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి పులకంటి దామోదర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, ఉపసర్పంచులు కుర్ర మహేందర్‌గౌడ్, కందుల రాజు, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, మేకల నర్సింగ్‌రావు, వార్డుసభ్యులు లక్ష్మణ్‌గౌడ్, స్వామిదాస్, శంకర్ గౌడ్, అరుంధతి, దుర్గరాజుగౌడ్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కుంపటి..!

**-ఎవరికి వారే యమునా తీరే**

**-ఎమ్మెల్యే టికెట్ కోసం ఢిల్లీలో పైరవీలు**

**-పార్టీ శ్రేణులో అయోమయం**

**నందిగామ అక్టోబర్11,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారా స్థాయికి చేరింది.షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సొంత గూటిలో వేర్వేరు కుంపట్లు పెట్టినట్లు నాయకుల తీరు బహిర్గతమవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.ఆశావాహునులతో పాటు వారి వర్గయులు ఎవరికి వారే యమున తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుందని వాదనలు వినిపిస్తున్నాయి.సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను టికెట్ ఆశవాహునులు ఎవరికి వారు ప్రచారం చేసుకోవడంతో పాటు ఢిల్లీలో పైరావీలు మొదలెట్టినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది.ఇదిలా ఉంటే ఇదివరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తమకు అవకాశం ఇవ్వాలని గాంధీ భవనలో దరఖాస్తు చేసుకున్న విషయం పాఠశాలకు విధితమే..ఇదిలా ఉంటే అధికార పార్టీకి దీటుగా షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వీర్లపల్లి శంకర్ మాత్రం అభ్యర్థులు ఎవరైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

**బిజెపి పార్టీలో సైతం...**

కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ నగార మోగించిన నేటికి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరినేది తెరపైకి రాకపోవడంతో ఆ పార్టీ శ్రేణులో ఆందోళన మొదలై కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.అభ్యర్థి ప్రకటన వెలువడకపోవడం ఆలస్యం కావడంతో టికెట్ నాకే వస్తుందని కొందరూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సేవా కార్యక్రమాలు నేనే చేశాను,నాకు ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉందని అధిష్టానం నాకే టికెట్ ఇస్తుందని మరికొందరు ఇలా ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు.ఏది ఎమైన కాంగ్రెస్,బిజెపి అభ్యర్థుల ప్రకటనలో ఆలస్యం కావడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం : ఎమ్మెల్యే గుర్కా



పోలెపల్లి గ్రామంలో పార్టీలో చేరికల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, అక్టోబర్11, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థవంతమైన పాలనతో స్వల్పకాలంలోనే ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దారని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలు, కుయుక్తులకు తెర లేపినా తెలంగాణ ప్రజలు విశ్వసించే స్థితిలో లేరని, ప్రజాబలంతో వచ్చే ఎన్నికలలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో బుధవారం పోలెపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్ నేతృత్వంలో కొత్తకుంటతండా, చెన్నంపల్లి, సింగంపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పోలెపల్లి గేటు సమీపంలోని ఫంక్షన్ హాలులో చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై కొత్త వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యతను కల్పించి అభివృద్ధిని కాంక్షించారన్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, బీసీబంధు, సాగునీటి ప్రాజెక్టులు ఆదర్శంగా నిలిచాయన్నారు. విపక్ష పార్టీలు రాష్ట్ర అభివృద్ధికి అవరోధంగా నిలుస్తున్నా బీఆర్ఎస్ సర్కారు కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కుంటూ రాష్ట్రాభివృద్ధిని కొత్తపుంతలు తొక్కిస్తుందని కొనియాడారు. తొమ్మిదిన్నర కాలంలో బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గడప గడపకు చేరుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజక్టులను నిర్మించి వ్యవసాయరంగాన్ని మరింత అభివృద్ధి పరిచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పత్యానాయక్, అర్జున్‌రావు, జక్కు అనంతరెడ్డి, నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, చందునాయక్, దోనాదుల సత్యం, దేరంగుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారుల జాబితా వెల్లడి



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న అదనపు కలెక్టర్,డిఆర్‌ఓ, బ్యాంకర్లు, అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి : అక్టోబరు 11, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారుల జాబితాను మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్‌కుమార్ ప్రకటించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇఆర్‌ఓల జాబితాను వెల్లడించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంకు ఇఆర్‌ఓగా ఎస్.రాజేశ్‌కుమార్ (ఆర్డీఓ-కీసర) (ఆర్డీఓ ఆఫీస్ కీసర) సెల్‌నెంబరు 7995073744,మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంకు ఇఆర్‌ఓగా ఎన్.రవికుమార్ (జోనల్ కమిషనర్-సికింద్రాబాద్) సెల్ నెంబరు 9154114996, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంకు ఇఆర్‌ఓగా సైదులు పులి (ఎస్‌డిసి-ఎల్‌ఏ) సెల్‌నెంబర్ 7995073736, కూకట్‌పల్లి అసెం బ్లీ నియోజకవర్గంకు ఇఆర్‌ఓగా టి.శ్యామ్‌ప్రకాశ్ (ఆర్డీఓ-మల్కాజ్‌గిరి) సెల్‌నెంబరు 7995073753, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంకు ఇఆర్‌ఓగా అభిషేక్ ఆగస్త్య (జిల్లా అదనపు కలెక్టర్-ఎల్‌బి) 7995073759లు వ్యవరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

**-జిల్లా వ్యాప్తంగ 16 విభాగాలకు నోడల్ అధికారులుగా 22మంది జిల్లా అధికారులు**

ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వాహణకు 16 విభాగాలకు 22 మంది జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా జిల్లా కలెక్టర్ నియమించి వారి జాబితాను వెల్లడించారు. దీనిలో నోడల్ అధికారులుగా డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, జడ్పీసి సిఇఓ దేవసహాయం, బిసివెల్ఫేర్ అధికారి కేశురాం, డిఎస్‌ఓ టంజుల, డిటిఓ కిషన్, డిఐఓ సుహాసిని, ఇ.డిస్ట్రిక్ట్ మేనేజర్ భానుప్రకాశ్‌రెడ్డి, డిఆర్‌డిఓ పద్మజారాణి, పిడి మెప్మా వి.అనిల్‌కుమార్, జిల్లా ఎస్‌సిడిఓ జి.వినోద్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.విజయేందర్‌రెడ్డి, డబ్ల్యుసిడిఅండ్ఎస్ కృష్ణారెడ్డి, జిఎం డిఐసి జి.రవీందర్, డిటిఓ నర్సింహ్మ, డిసిఓ ఆర్.శ్రీనివాస్‌రావు, ఎస్‌డిసియుఎల్‌సి వంశీమోహన్, డిపిఆర్‌ఓ కిరణ్‌కుమార్, సిపిఓ మోహన్‌రావు, డిపిఓ కె.రమణమూర్తి, లా ఆఫీసర్ చంద్రావతి, డిఎం సివిల్‌సప్లయిస్ రాజేందర్‌లు వివిధ విభాగాలకు నోడల్ అధికారులుగా వ్యవరించనున్నట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు.

**బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశం : కలెక్టర్**

శాసనసభ ఎన్నికల సమయంలో జిల్లాలోని బ్యాంకర్లు జాగ్రత్తగ వ్యవరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో ఎన్నికల వ్యయమానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. నగదు లావాదేవీలు,రవాణ చేసేటపుడు తగిన ఆధారాలతో జరగాలని నిర్దేశించారు. యాభైవేల రూపాయల కంటే ఎక్కువ ఉన్నట్లు అయితే అందుకు తగిన రుజువులు,ధృవీకరణపత్రం జతచేయాల్సిందిగా సూచించారు. అనుమానస్పద లావాదేవీలు ఉంటే ఎల్‌డిఎంకు రోజు వారీగ నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు,జిల్లాలోని బ్యాంకర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-ప్రింటింగ్ ప్రెస్,ఫ్లెక్సీల యజమానులతో సమావేశం**

ఎన్నికలకు సంబంధించి ప్రింటింగ్ ప్రెస్,ఫ్లెక్సీల తయారు యజమానులు ప్రజా ప్రతినిధ్య చట్టం పరిధిలో ఉండాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీలల యజమానులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. బుదవారం ఎన్నికల నియమావళి, మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్‌లో భాగంగ జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్,ఫ్లెక్సీల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. నియమ నిబంధనల ప్రకారం కరపత్రాలు, స్టిక్కర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు చేసే ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఖచ్చితంగ పాటించాలని సూచించారు. ప్రింట్ చేసిన తరువాత పబ్లిషర్ పేరు, ఎన్ని కాపీలు ప్రింట్ చేశారు ఎంత మేర ఖర్చు అయింది అనే వివరాలు స్పష్టంగ తెలియజేయాల్సి ఉందని దీనికి సంబంధించి డిక్లరేషన్ ఇవ్వాలని అన్నారు. ఎన్నికల అధికారుల తనిఖీ సమయంలో ప్రింటింగ్‌కు సంబంధించిన అనుమతి పత్రాలు కల్గి ఉండాలని వేరే ప్రాంతాల్లో ప్రింటింగ్ చేసి తరలిస్తే చెక్‌పోస్టుల వద్ద తనిఖీలతో పట్టుబడితే ఎన్నికల అభ్యర్థి కింద ఎన్నికల ఖర్చును జమకడతామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**-జిల్లా వ్యాప్తంగ 48గంటల్లో 11వేలకు పైగా పోస్టర్లు, బ్యానర్లు,వాల్‌రైటింగ్ తొలగింపు : కలెక్టర్**

జిల్లా వ్యాప్తంగ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొనసాగుతుందని, జిల్లాలో 48గంటల్లోనే 11వేలకు పైగా పోస్టర్లు,బ్యానర్లు, వాల్‌రైటింగ్స్‌ను తొలగించినట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో వాల్‌రైటింగ్స్ 393, ప్రైవేట్‌కు సంబంధించి 502, పోస్టర్లు ప్రభుత్వానికి సంబంధించి 4,278, ప్రైవేట్‌కు సంబందించి 1,096బ్యానర్లు, ప్రభుత్వానికి సంబంధించి 3,363, ప్రైవేట్‌కు సంబంధించి 717, ఇతర చోట్ల ప్రభుత్వానికి సంబంధించి 416, ప్రైవేట్‌కు సంబంధించి 608 తొలగించటం జరిగిందన్నారు. అందులో ప్రభుత్వానికి సంబంధించినవి 8,450, ప్రైవేట్‌కు సంబంధించి 2,923, మొత్తం 11,373 తొలగించినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ పకడ్బంధీగ కొనసాగుతుందని కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు.

## గుండ్లపోచంపల్లిలో సిఎం సభ

### -ఏర్పాట్లను పరిశీలించిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



గుండ్లపోచంపల్లిలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 11. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో ఈ నెల 18న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగసభ ఏర్పాటుకు స్థలాన్ని నిర్మారించడంతో అందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ రావడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ సభ ఈ నెల 18న మేడ్చల్‌లో ఏర్పాటు చేయడానికి నిర్ణయం రావడంతో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సభ కోసం స్థలాలను పరిశీలించి చివరకు మేడ్చల్ సమీపంలోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి 44వ జాతీయ రహదారి పక్కన నిర్ధారించారు. వెంటనే బుధవారం పనులు కూడ ప్రారంభించారు. ఈ పనులను స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి మంత్రి పరిశీలించి ఏర్పాట్లకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని పర్యవేక్షులకు సూచించారు. అందరికి అందుబాటులో ఉండేందుకు గాను ఇక్కడ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, భాగ్యరెడ్డి, నరేందర్, దేవ, నవీన్‌రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

**-విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ హరీష్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హరీష్.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరీష్ పేర్కొన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్బంగా కలెక్టర్ హరీష్ విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ...ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అక్టోబర్ 9 నుండే అమలులోకి వచ్చిందని,డిసెంబర్ 5వ తేది వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల, ఎల్‌బినగర్, శేరిలింగంపల్లి, రాజేందర్‌నగర్, ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి ఎనిమిది శాసన సభ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఉన్నాయని వివరించారు. నిర్వహించాల్సిన అవసరం వస్తే తప్పని సరిగా ముందస్తుగా లిఖిత పూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుండి అనుమతులు పొందాలని సూచించారు. జిల్లాలో ఎంసిఎంసి, సోషల్ మీడియా బృందాలు పనిచేస్తాయని తెలిపారు. ఎనిమిది నియోజకవర్గాల్లో మోడల్ కోడ్, ఆఫ్ కండక్ట్, వీడియో సర్వేలెన్స్ బృందాలు పని చేస్తాయని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. నవంబర్ 3వ తేది నుండి ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందాలు ఏర్పాట్లు అవుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 33లక్షల 56వేల056 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకు గాను 3369 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 1296 సమస్యాత్మక, 10 వనరబుల్ పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్తుతో పాటు మైక్రో అబ్జర్వర్స్ పరిశీలిస్తారని తెలిపారు. మొత్తం ఓటర్లలో 16లక్షల మంది మహిళా ఓటర్లు, 17లక్షల 38వేల 994 మంది పురుష ఓటర్లు, 596 మంది ఇతర ఓటర్లు, 590 సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18,19 సంవత్సరాల వయస్సు కలిగిన యువ ఓటర్లు 66వేల359 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబందిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు. కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కూ ఫిర్యాదు చేయవచ్చని, ఆలాగే ఈసారి కొత్తగా సీ విజిల్ యాప్‌ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో తెచ్చిందన్నారు. ఈ యాప్‌కు ద్వారా కోడ్ ఉల్లంఘన అంశా లు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ సి దృష్టికి తేవచ్చని సూచించారు. 80ఏళ్ళ పైబడిన వృద్దులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఈ సి నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ప్రకటన వెలువడిన ఐదు రోజులలోపు 12 డి ఫారం భర్తీ చేచి బి ఎల్‌ఓలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు, ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేదుకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్కాడ్, సిబ్బందిని నియమించామని వెల్లడించారు. అదికారులకు కేటాయించిన విధుయపై ఇప్పటికే పలు దఫాలు శిక్షణ, సమావేశాలు నిర్వహించామన్నారు. జిల్లాలో బుధవారం వరకు ఒక కోటి 62లక్షల,65వేల 360 రూపాయల నగదును మద్యం 24లీటర్లు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియావళి తూ,చా తప్పకుండా పాటించాలి

**-ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల వ్యయం పక్కాగా చేపట్టాలి**

**-అభ్యర్థులు రూ.40లక్షలకు మించరాదు**

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త** జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియామావళి తూ,చా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అసిస్టేంట్ ఎన్నికల ఎక్సెపెండిచర్ అబ్జర్వర్లు,ఫ్లయింగ్ స్క్వాడ్,ఎఫ్ఎస్‌టి,విఎస్‌టి,విఎస్‌టి,వ్యయ పరిశీలన టీంలకు మాస్టర్ ట్రైనీలతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతు ఎన్నికల విధుల నిర్వహణ సక్రమంగా జరగాలంటే క్రిందిస్థాయి నుంచి అందరూ బాగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కడ కూడా అనుమతులు పొందకుండా ఫ్లెక్సీలు,బ్యానర్లు,గోడరాతలను గుర్తించి తొలగించాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించడం,అక్రమంగా డబ్బులు,మద్యం తరలించడం లాంటి చర్యలు చేపట్టకుండా తక్షణ చర్యలు చేపడుతూ ఉండాలన్నారు.ప్రతిరోజు వార్త పత్రికలు,టీవీలలో వచ్చే ప్రకటనలను పరిశీలిస్తు అనుమతులు లేని వాటిపై ఖరర్చులను నమోదు చేయాలన్నారు.ఫేస్‌బుక్,ట్విట్టర్,సోషల్ మీడియాలను కూడా పరిశీలించాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్దంగా ఎలాంటి కార్యక్రమాలు జరుగకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు టీంలు కృషి చేయాలన్నారు.సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ ఫోటోలు,వీడియోల ద్వారా నేరుగా ఫిర్యాదు చేసినట్లుయితే వెంటనే చర్యలు చేపట్టవచ్చన్నారు.

**రాజకీయ పార్టీల ప్రతినిధులు,లోకల్ టీవీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం:**

జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు,లోకల్ టీవీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఆ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల ఖర్చులను నిశితంగా పరిశీలన జరిగేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శాసనసభకు పోటీ చేసే అభ్యర్థి రూ.40లక్షలకు మించరాదని అన్నారు.టీవీలలో,వార్త పత్రికలలో ప్రకటనలు ఇచ్చేముందు ఎంసిఎంసి ద్వారా తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని, ప్రకటనలు రెచ్చగొట్టే విధంగా కులం,మతం జాతిపై ఇవ్వరాదని,ఇతర పార్టీల వ్యక్తులపై వ్యక్తిగత దూషణలు చేయరాదని సూచించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం మాత్రమే ప్రకటనలు జారీ చేయాలని,ఈనెల తొమ్మిది నుంచి వివిధ దినపత్రికలు,టీవీలలో వచ్చే వార్తలను లెక్కలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్బంగా రాజకీయ పార్టీలు నిర్వహించే వివిధ ప్రచార కార్యక్రమాలకు సంభందించి రేట్ చాట్లపై చర్చించి ఫిక్స్ చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ,డీఆర్‌డీఓ కృష్ణన్, వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి,సంభందిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అందించడానికి కృషి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

జీడిమెట్ల, అక్టోబర్ 11, ప్రభాతవార్త : 125 గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌ను బుధవారం తన నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గతంలో ఏ నాయకుడు పట్టించుకోని బాలయ్యనగర్ బస్తీని ఎమ్మెల్యే వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేసినందుకుగాను తమ కాలనీ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అడిగిన వెంటనే తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సహకరిస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన కాలనీ వాసులకు అందించడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌ను కాలనీ వాసులు, ముదిరాజ్ సంఘం సభ్యులు అందరు అండగా నిలుస్తూ రానున్న ఎన్నికల్లో కాలనీ నుండి మూడవసారి అత్యధిక భారి మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నగేష్, పార్వతి, ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ గంగయ్య, జనరల్ సెక్రటరీ శివకుమార్, వైస్‌ప్రెసిడెంట్ జి.సాయిలు, మన్నె గిరి, వై.రమేష్, బాలమణి, అశోక్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## గులాబీ శ్రేణులతో సమావేశమైన లాస్య



బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో
సమావేశమైన కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఎంచుకొని వార్డుల వారిగా, బస్తీల వారిగా కార్య చరణ చేపట్టాలని బిఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత విజ్ఞప్తి చేశారు. బుధవారం గృహ లక్ష్మి కాలనీలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమైయ్యారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్తు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ఏది ఏమైనా గులాబి జెండా ఎగరవేయడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు టి.ఎన్.శ్రీనివాస్, పనస సంతోష్, చింతల వేణుగోపాల్ రెడ్డి, సదానంద్ గౌడ్, కాశిరెడ్డి, మురళీ యాదవ్, బత్తుల నారాయణ, వాజీద్, పెంట శ్రీహరి, ఎస్.రాము,భవానీ, సంతోష్ యాదవ్, పంగ రాజయ్య, బాల్ రాజ్, ఉమా శంకర్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**బంజారాహిల్స్ ఇన్స్‌పెక్టర్ సతీష్ పోలిశెట్టి**

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త : శాంతి భద్రతలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని బంజారాహిల్స్ సర్కిల్ ఇన్స్ పెక్టర్‌గా నియమితులైన సతీష పోలిశెట్టి స్పష్టం చేశారు. ఎంత పెద్ద వారైనా తప్పు చేస్తే ఉపేక్షించేది లేదని, బంజారాహిల్స్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణకు ఉన్నతాధికారుల సహకారంతో తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా తగు బందోబస్తు చర్యలు చేపట్టామని, సజావుగా అమలు జరిగేలా కృషి చేస్తానని సిఐ పోలిశెట్టి సతీష్ తెలిపారు.

## షేక్‌పేట్ డివిజన్‌లో బిజెపి ఇంటింటి ప్రచారం



బీజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో షేక్‌పేట్ డివిజన్‌లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భాజపా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి బుధవారం గడప గడపకు తిరుగుతూ బీజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి భాజపాను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. గత పదేళ్ళలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని, ప్రజలకు ఒరిగిందేమిలేదని ఈ సందర్భంగా జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. ఈసారి భాజపాకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతామని జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ నాయకులు శివకుమార్, చేరక మహేష్, అవినాష్, వినాయక్ రాజ్, అరుణ్ కుమార్, శంకర్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం



ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 11 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన బాబు డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజును కలిసి ఆర్థిక సహాయం కోరాడు. వెంటనే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వద్దకు తీసుకువెళ్ళి విషయం తెలిపిన వెంటనే బాబుచే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. బాబు వైద్యం కోసం రూ. 1లక్షా50వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పత్రాలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ నిరుపేదలు కూడా కార్పొరేట్ వైద్యం పొందాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యాక్రమంలో అంగముత్తు శ్రీనివాస్, మల్లేష్, శ్రీనివాస్, వెంకటేస్, సుదాకర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమ.**



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ కోట నీలిమ

బేగంపేట అక్టోబరు 11,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ ఎన్ బిటీ నగర్ పాటిగడ్డలో ఆమె ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌బిటీ నగర్‌లో కొందరు ప్రజలు తాము ఉంటున్న నివాసాలు పెచ్చులూడి పోయి ఇనుప చువ్వలు బయటకు వచ్చి ఎప్పుడు కూలుతాయో తెలియక ఆందోళణ చెందుతున్నారని ఆరోపించారు. నగరం నడిబొడ్డున ఉన్న బేగంపేట డివిన్ లో ఉన్న ఈ ప్రాంతంలో పేదలు అత్యధిరకంగా నివసిస్తుంటారని వానిని ఆదు కోవడంలో అధికార ర్టీ పూర్తి వైఫల్యం చెందారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆనే గ్యారెంటీలను తప్పకుండడా అమలు చేస్తుందని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పటేల్ ,బబ్లూ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రహమత్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశం



రహమత్‌నగర్ బిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రహమత్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ఇంటింటికి ప్రతి కార్యకర్త వెళ్ళి సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం రిజర్వాయర్, దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లాంటి కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సిఎన్ రెడ్డి, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్డెన్ సెర్చ్‌కి ప్రజలందరూ సహకరిస్తున్నారు

**సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు**



ధర్నాచౌక్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించటానికే కార్డ్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రాత్రి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భోలక్‌పూర్ రంగానగర్‌లో 150 మంది పోలీస్ సిబ్బందితో కలసి ఆయన కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది టీంలుగా ఏర్పడి కార్డ్ అండ్ సెర్చ్ నిర్వహించామని, ఇందులో ఎనిమిది మంది రౌడీ షీటర్లను పట్టుకుని విచారించటం జరిగిందని, అదే విధంగా 50 ద్విచక్ర వాహనాలు సరిగా పేపర్లు, ఆర్‌సీలు, నెంబర్ ప్లేట్లు లేకపోవటం, చలానాలు చాలా పెండింగ్ ఉన్న వాటిని పట్టుకున్నామని తెలిపారు. వాహనాలు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, వాటికి సరియైన పత్రాలు తీసుకువస్తే వారికి తిరిగి ఇవ్వటం జరుగుతుందని, లేనిపక్షం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్డెన్ సెర్చ్‌కి ప్రజలందరూ సహకరిస్తున్నారని, ఇప్పటికే ఇక్కడ ప్రజల విజ్ఞప్తి మేరకు సీసీ కెమేరాలు పెట్టటం జరిగిందని, త్వరలోనే అవి వాడుకలోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆనంద్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ సీఐ జహంగీర్‌యాదవ్, డీఐ వెంకటరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలో మూలవాసులు అన్నిరంగాల్లో అవకాశాలను కోల్పోతున్నారు

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: దేశంలో మూలవాసులు అన్నిరంగాల్లో సమాన అవకాశాలను కోల్పోతున్నారని భారత్‌ముక్తిమోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ విలాస్ కరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా అన్నిరంగాలోన్ల తీవ్రమైన వెనుకబాటుతనానికి గురవుతున్నారని అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత్‌ముక్తిమోర్చ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిఎన్ఎ-2021 డియాక్సి రిబోన్యూక్లిక్ ఆసిడ్ అంశంపై సదస్సు జరిగింది. ప్రొఫెసర్ విలాస్ కరత్ మాట్లాడుతూ దేశంలో అగ్రవర్ణాలుగా చెలామణి అవుతూ రాజకీయ, సామాజిక రంగాలను తమ గుత్తాధిపత్యంలోకి తీసుకున్న బ్రాహమణులు యురేషియా దేశానికి చెందిన సంతతివారని, 4500 ఏళ్ళ నాటి బ్రాహ్మణ సంతతికి చెందిన ఓ మహిళ పార్థివ దేహానికి చెందిన ఎముకలను 30దేశాలకు చెందిన పరిశోధకులు పరిశోధనలు సాగించారని, హరియాణలో జరిగిన ఈ పరిశోధనలో బ్రాహ్మణులు యురేషియా దేశానికి చెందినవారని తేల్చినట్లు వివరించారు. ఈ నివేదికను బహిర్గతం కాకుండా కేంద్రం అడ్డుపడుతోందన్నారు.

## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎరుకల సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న కుర్ర సత్యనారాయణ

సైఫాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ఎరుకల జాతిని గుర్తించి నూతనంగా ఎరుకల సాధికారత పథకం ప్రారంభించి 60 కోట్ల రూపాయలు కేటాయించినందుకు సిఎం కెసిఆర్‌కు తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ఈ పథకం అమలు కోసం కృషి చేసిన రాష్ట్ర మంత్రులు, అధికారులకు కూడా సంఘం నాయకులు ధన్యవాదాలు చెప్పారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సిఎం కెసిఆర్‌కు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలోలో మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుతాడి రాములు, లోకిని రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఎరుకల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. ఎరుకల జాతి చరిత్రలో తొలిసారిగా కెసిఆర్ ఎరుకల ఎంపవర్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి 60 కోట్ల రూపాయలు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. కుర్ర సత్యనా రాయణను కెసిఆర్ గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ కేటాయిస్తే దాన్ని గవర్నర్ తిరస్కరించడం దీంతో ఎరుకల జాతి ఆవేదనకు గురైందని, తిరిగి గవర్నర్ పున:రాలోచించి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. **మచ్చలేని జీవితం నాది గవర్నర్ ఎందుకు తిరస్కరించారో తెలియదు..** గత నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ వస్తునా న్ననని, మచ్చలేని నాయకుడినని, రాష్ట్ర క్యాబినేట్ అమోదం తెలిపిన తరువాత ఎమ్మెల్సీ పదవి కేటాయించకుండా గవర్నర్ ఎందుకు తిరస్కరించారో అర్థం కావడం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా కుర్ర సత్యనారాయణ తెలిపారు. ఎరుకల జాతికి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని గవర్నర్ తిరస్కరించారని ఆయన వేదన వ్యక్తం చేశారు. ఎరుకుల జాతి రక్షణ బాధ్యత రాజ్యాంగానిదని, రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత గవర్నర్‌దేనని, తమిళిసైకు ప్రభుత్వంపైన కోపం వచ్చినట్లు ఉందని ఆయన చెప్పారు.

## విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సు 65కి పెంచాలి

సైఫాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి) కోరింది. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు తమ, తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనాలని జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కన్వీనర్ ఎం.వేణు, హైదరాబాద్ జిల్లా ఛైర్మన్ శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు వయస్సు 58 నుంచి 61కి ప్రభుత్వం పెంచిందని, కాని అధ్యాపకులకు రిటైర్‌మెంట్ వయస్సు పెంచకుండా చేతులు దులుపుకుందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తే 65 సంవత్సరాలకు పెంచుతామని ప్రకటించాలని, అలాగే హెల్త్ కార్డులు కూడా పంపిణి చేస్తామని ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.

## టిటిడి క్యాలెండర్లు, డైరీల విక్రయిం ప్రారంభం

సైఫాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు-2024 విక్రయం బుధవారం లిబర్టి వద్దగల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా టిటిడి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్‌బాబు మాట్లాడుతూ డైరీ పెద్దది 150 రూపాయలు, చిన్నది 120, 12 పేజీల శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి క్యాలెండర్ 130, తిథులు, నక్షత్రాలు కలిగి శ్రీపద్మావతిదేవి, శ్రీవారు ఉన్న క్యాలెండర్ 30, పెద్దది శ్రీవారి క్యాలెండర్ 20 రూపాయలు, శ్రీవారు, పద్మావతి అమ్మవారు ఉన్న క్యాలెండర్ 15, టేబుల్ క్యాలెండర్ 75 రూపాయలకు విక్రయించడం జరుగుతుందని, ఈ అకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డైరీ, క్యాలెం దర్‌ల ఆవిష్కరణలో టిటిడి ఉద్యోగులు బి.చంద్రశేఖర్, వి.లక్ష్మీపతి, ఇ.రాములు పాల్గొన్నారు.

## మణికొండ టిపిఓగా అదనపు బాధ్యతలు చేపట్టిన మేనేజర్ రమేష్



నార్సింగి, అక్టోబర్ 11 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ బిఎన్‌కె.రమేష్ బుధవారం టిపిఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ పరిపాలనా సౌలభ్యం కోసం కమీషనర్ ఫల్గుణ్ కుమార్ ఇన్నాళ్ళు ఇక్కడ టిపిఓగా పని చేస్తున్న రాకేష్‌కు హెచ్‌ఆర్‌డిసిఎల్ డెవలప్‌మెంట్ కింద మంజూరైన రోడ్డు విస్తరణ, కౌంటర్ అఫిడవిట్ దాఖలు పనుల బాధ్యతలను అప్పగించారు. వెంటనే టిఎస్‌బిపాస్‌కు సంబంధించిన యూజర్‌నేమ్ అండ్ పాస్‌వర్డ్‌ను రమేష్‌కు అప్పగించాలని రాకేష్‌ను ఆదేశించారు. ఇక నుంచి రమేష్ మేనేజర్ బాధ్యతతో పాటు టిపిఓ బాధ్యతలను కూడా చేపట్టనున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కమీషనర్ ఆదేశాల మేరకు మణికొండలో టౌన్‌ప్లానింగ్ నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. పట్టణ ప్రజలు, బిల్డర్లు అందరూ నిబంధనలకు లోబడి తమ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ఏ నిర్మాణం చేపట్టినా చట్ట పరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయంలో ఎవరికి మినహాయింపు ఉండబోదని, ఇందుకు పట్టణ ప్రజలు, బిల్డర్లు అందరూ సహకరించాలని రమేష్ కోరారు.

## రోగుల సహాయకులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 11 ప్రభాతవార్త: టిఎన్‌జిఓ యూనియన్, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్, నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్,సేవరత్నా, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు కుర్రాడు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బి.శంకర్,నరేష్‌కుమార్,క్యాన్సర్ ఆసుపత్రి సిబ్బంది బి.శివ కుమార్,చంద్రశేఖర్,అబ్దుల్ ముజీబ్,పి.ఆర్.ఓ మహమ్మద్ వహిద్ తదితరులు పాల్గొన్నారు.పేదవారికి ఆసుపత్రిలో అన్నదానం చేస్తున్నారు.ముమ్ముందు మరిన్ని సేవలు చేయనున్నట్లు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



భజరంగ్ సేనా ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మను దర్శనం చేసుకున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

బేగంబజార్, అక్టోబర్ 11 ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్ సేనా ఆద్వర్యంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా బల్కంపేటలోని రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,యూత్ అధ్యక్షులు వినిత్‌యాదవ్, అజయ్‌నాయుడు, కిరణ్,జగదీష్,స్రవంతి, శైలజ,కె.రాఘవ,సన్నీ,సాయి పాల్గొన్నారు.

## పనుల ఆలస్యంతో వాహనదారుల అవస్థలు

కొంపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి ప్రధాన కూడలి నుంచి దూలపల్లి వెళ్ళే రోడ్డు పనులు ఆలస్యమతుండటంతో వాహనదారులు రోజు నరకయాతన పడుతున్నారు. గతకొద్ది రోజుల క్రితం కొంపల్లి నుంచి దూలపల్లి మీదుగా బహదూర్పల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న టైం కంటే పనులు ఆలస్యమవుతుండటంతో రోజు వేల సంఖ్యలో వాహనాలు అటుగా రాకపోకలు జరుగుతుంటాయి. సాయంత్రం అయితే కాలేజీ బస్‌లు కూడా రావటంతో కిలోమీటర్స్ మేర ట్రాఫిక్‌తో పాటు పొల్యూషన్ ఏర్పడుతుంది. అటుగా వచ్చే వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి ఇబ్బం దులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా త్వరగా రోడ్డు పనులు ముగించాలని వాహనదారులతో పాటు ఆ ప్రాంతవాసులు వేడుకొంటున్నారు.

## అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సమస్యలు మేనిఫెస్టోలో పొందుపర్చాలి

**డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్‌ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్**



ప్రసంగిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్‌ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సమస్యలను పరిష్కరించే విషయంలో తమతమ మేనిఫెస్టోలలో పొందుపరచాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్‌ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సంఘంరాష్ట్ర కార్యాలయంలో డిఎస్‌డి అడ్మిన్ జాతీయ కోకన్వీనర్ వి.భారతి, నేషనల్‌కో కన్వీనర్ కె.వెంకటేశ్‌గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. అర్హులైన దివ్యాంగులకు రూ.10 వేలు ఫించన్ ఇవ్వాలని, చట్టసభల్లో 4శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కేటాయించాలని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రత్యేక క్యాలెండర్‌ను విడుదల చేయాలని, దివ్యాంగులకు చదువులతో నిమిత్తం లేకుండా అందరికి 3 చక్రాల మోటారు వాహనాలను, 5జీ మొబైల్, ల్యాప్‌టాప్ ఉచితంగాపంపిణీ చేయాలని, గృహలక్ష్మి పథకం కింద ఇళ్ళ నిర్మాణానికి రూ.10లక్షల రుణాన్ని అందించాలని, 200 యూనిట్‌ల విద్యుత్తును మినహాయింపు ఇవ్వాలని, దివ్యాగుల, దివ్యాంగుల వివాహాల ప్రోత్సాహకాల కింద రూ.5లక్షలు సహా ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రేషన్ దుఖాణంలో అన్నిరకాల నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలని, అన్ని ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగ ఉద్యోగుల పదోన్నతులలో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగ ఉద్యోగులకు సంబంధించిన పదోన్నతులలో 4 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, దివ్యాంగ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. అద్వకసీ నిబంధన తొలగించాలని, 40శాతం వైకల్యం ఉన్నవారికి కూడా బదిలీలలో ప్రాముఖ్యత ఇవ్వాలనని, గరిష్ట, కనిష్ట సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతంతో ఇష్ట మున్నంత వరకు విధులు నిర్వహించేలా సవరణలు చేయాలని, ఆర్‌పిడబ్ల్యుడి-2016 యాక్ట్ అమలు పక్కాగా అమలు చేయాలని, సంవత్సరానికి అదనంగా 10సిఎల్ ఇవ్వాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం కల్పించాలని, ఉన్నత చదువులకు ఓడీ సౌకర్యం ఉండేలా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించింది. సమావేశం నూతన కార్యవర్గా న్ని ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షుడిగా షేక్ హబీబ్ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజవర్ధన్, ఎన్నికైనవారిలో ఉన్నారు.

## తెలుగువారు గర్వించదగ్గ సంగీత దర్శకులలో సాలూరి రాజేశ్వరరావు ఒకరు

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి**



పురస్కారాలను ప్రదానం చేస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి, పాలకుర్తి మధుసూదన్‌రావు, ఎం.కె.రాము, సాలూరి వాసూరావు తదితరులు

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: తెలుగువారు గర్వించదగ్గ సంగీతదర్శకులలో సాలూరి రాజేశ్వరరావు అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. బుధవారం రాత్రి రసమయి సంస్థ ఆధ్వర్యంలో రఘుపతి వెంకయ్య అవార్డుగ్రహీత డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు 101 జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని సాలూరి సంగీత పురస్కారాలను 10న ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహకసంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె.రాము ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. దూరదర్శన్ పూర్వ సంచాలకులు డాక్టర్ పి.మధుసూదన్‌రావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై గత నాలుగు దశాబ్దాలకుపైగా సంగీత రంగంలో విశేషమైన కృషి చేస్తున్న స్వరకర్తలకు, గాయనీ గాయకులకు ఈ పురస్కారాలను అందించి గౌరవించారు. ఈ పురస్కారాలను గాయనీ గాయకులు శారద ఆకునూరి, వి.ఎ.లక్ష్మి, ఎం.అమృతవల్లి, పద్మశ్రీ, వి.కె.దుర్గ, చింతలపాటి సురేశ్, విజయ మండపాక, పవన్‌చరణ్‌లకు అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో సుప్రసిద్ద సంగీత దర్శకులు సాలూరివాసురావు, నిర్వాహకులు జె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సాలూరి వాసురావు స్వరపరచిన 'ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాల గానం ఉంటుందని వివరించారు. పురస్కారాలను అందించిన అనంతరం డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో ఐదు దశాబ్దాలపాటు మధురమైన గీతాలందించారని, ఎన్నో అజరామరమైన వెండితెర వెలుగులకు సంగీతపు మధురిమలు అందించినవారిలో సాలూరి రాజేశ్వరరావుకు ప్రత్యేక స్థానముందని అన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా కళారత్న ఎంకెఆర్.ఆశాలత వ్యవహరించారు.

## సాంస్కృతిక సినీరంగాల్లో మరచిపోలేని దిగ్గజం ఆర్.వి.రమణమూర్తి

**తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**



వాయిస్ ఆఫ్ కళావేదిక అవార్డులను అందజేస్తున్న కృష్ణమోహన్‌రావు, భువన, దైవజ్ఞవర్మ, వేణుగోపాలాచారి

రవీంద్రభారతి, అక్టోబరు 11 ప్రభాతవార్త : భారతీయ సాంస్కృతిక, తెలుగు సినీరంగానికి ఎనలేని సేవలందించిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన దిగ్గజం ఆర్.వి.రమణమూర్తిని ఆయారంగాలు, తెలుగుజాతి మరచిపోలేదని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ఆయన ఎంతోమంది కళాకారులను పరిచయంచేసి ప్రోత్సహించి వారి అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడ్డారని, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న కుమార్తె భువన వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తూ కళాసేవకు అంకితమవ్వడం హర్షదాయకమని, ఆయన పేరున ప్రతిష్టాత్మక పురస్కారాన్ని నెలకొల్పి సినీ సాంస్కృతిక రంగాల దిగ్గజాలకు ప్రతీయేటా అందించాలని వకుళాభరణం సూచించారు. ఎన్నో అద్భుత కుటుంబ చిత్రాలను నిర్మించిన రమణమూర్తి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, ప్రఖ్యాత సాంస్కృతిక సేవాసంస్థ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ కౌన్సిల్ పూర్వ ఛైర్మన్, సినీనిర్మాత, కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.వి.రమణమూర్తి సంస్మరణార్థం ఆయన కుమార్తె, కళావేదిక కార్యదర్శి రాయవరపు భువన నేతృత్వంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్ ఛాలెంజ్‌ను రెండురోజుల ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభాప్రారంభకులు డా. సముద్రాల వేణుగోపాలాచారి, ఆత్మీయ అతిథులు దైవజ్ఞశర్మ, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కె.అనుపమ్‌రెడ్డి, కుమారస్వామి, జి.రామ్‌బాబు తదితరులతో కలిసి ఆర్.వి.రమణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి పలువురు దిగ్గజాలను ఘనంగా సత్కరించి వాయిస్ ఆఫ్ కళావేదిక అవార్డులను ప్రదానం చేశారు.

## చెట్లపొదల్లో ఆడశిశువు..ఆసుపత్రికి తరలింపు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** 7 రోజుల ఆడశిశువును చెట్లపొదల్లో వదిలివెళ్లిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ అదనపు ఇన్‌స్పెక్టర్ వెంకటే శ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్-పెద్దఅంబర్‌పేట్ మార్గంలో కొర్రెముల సమీపంలోని ఓఆర్ ఆర్ సర్వీస్‌రోడ్డు పక్కన చెట్లలో ఆడశిశువు ఉందని 100 డయల్ ద్వారా సమాచారం రావడంతో ఘట్‌కేసర్ డిఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ రాముునాయక్, సిబ్బందితో వెళ్లి శిశువును పరిశీలించారు. పడమ టిసోమారం గ్రామానికి చెందిన రమేశ్ తన భార్యతో కలిసి బైక్‌పై యంనంపేట్ చౌరస్తా నుంచి బాచా రం వెళ్తుండగా జేకే కన్వెన్షన్ హాలు వద్దకు రాగానే అతని భార్య మూత్రానికి చెట్ల పొదల్లోకి వెళ్లగా అక్కడ ఆడశిశువు కనిపించడంతో వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెలుగులోకి వచ్చింది. ఆడశిశువుకు వ్రాపింగ్ కవర్ ఉందని, ఎడమ వైపు బాండేజ్, హగ్గీ ఉందని పోలీసులు తెలిపారు. పోలీసులు వెంటనే శిశువును ఘట్‌కేసర్‌లోని సామాజిక ఆసుపత్రికి తరలిం చి చికిత్స చేయించారు. గుర్తుతెలియని వ్యక్తులు 7 రోజుల క్రితం జన్మనించిన ఆడశిశువును కర్కశంగా వ్యవసా య పొలం చెట్లలో వదిలివేసి వెళ్లారని తెలిపారు. ఈమేరకు శిశువుకు సంబంధించిన సమాచారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ)కు తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు డిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## అనుభవం కలిగిన వారినే కరాటే మాస్టర్‌లుగా నియమించాలి

కొడంగల్,అక్టోబర్ 11ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్ కార్యక్రమంలో అను భవం కలిగిన కరాటే మాస్టర్‌లను మాత్రమే నియమించాలని సీనియర్ కరాటే మాస్టర్ శ్రీనివాస్ అన్నారు.మార్షల్ ఆర్ట్స్ ప్రో గ్రాం జడ్పీహెచ్ఎస్,కేజీబీవీ పాఠశాలల్లో కరాటే నేర్పించేందుకు ప్రధానో పాధ్యాయులు మాస్టర్‌కి కనీస అనుభవం ఉందా లేదా అనే అంశాలను పరిశీలించిన అనంతరమే అర్హులైన వారినే నియమించాల న్నారు. మూడు నెలల పాటు నిర్వహించే ప్రో గ్రాంకు సంబందించి పేపర్ ప్రకటనతో పాటు ప్రత్యేక బాలికల సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్‌కు గాను లేడీ మాస్టర్‌లని నియమించాలన్నారు.

## డిఇఐఎడ్, డిపిఎస్ఇ పరీక్షలు : డిఇఓ

### - 27వతేదీ లోగా పరీక్షలకు అభ్యర్థులు ఫీజు చెల్లించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 11, ప్రభాతవార్త

విద్యా సంవత్సరం 2022-2024కు గాను డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డి.ఇఐ.ఎడ్), డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ (డి.పి.ఎస్.ఇ.)పరీక్షలకు మొదటి సంవత్సరం అభ్యర్థులు, ఒక సారి ఫెయిల్ అయిన అభ్యర్థులు పరీక్ష ఫీజు అపరాధ రుసుం లేకుండా ఈ నెల 27వ తేదీలోపు వరకు చెల్లించాలని, అపరాధ రుసుం 50రూపాయలతో అయితే నవంబరు 3వ తేదీ వరకు చెల్లించాలని మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారి సూచించారు. మరిన్ని వివరాలకు మీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను లేదా కార్యాలయ వెబ్‌సైట్స్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బిఎస్ఇ. తెలంగాణ.జిఓవి.ఇన్‌ను సంప్రదించాలని డిఇఓ విజయకుమారి సూచించారు.



సిఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

### సిఎం కెసిఆర్ బహిరంగ సభ
## స్థలాన్ని పరిశీలించిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ఈనెల 17న సిద్దిపేటలో నిర్వహించ తలపెట్టిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగసభ స్థలాన్ని బుధవారం ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలిం చారు. జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ వద్ద గల ఖాళీ స్థలంతో పాటు ముస్తాబాద్ రోడ్డులోని నాగదేవత గుడి నుంచి సిరిసిల్ల రోడ్డుకు వెళ్లే బైపాస్ రోడ్డులోగల స్థలాన్ని పరిశీలించారు. రెండింటిలో ఏదో ఒకటి ఫైనల్‌చేసి సిఎం బహిరంగసభకు భారీ ఏర్పాట్లు చేద్దామని పార్టీ శ్రేణులతో చర్చించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం రవీందర్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, గంప రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

## వెయ్యి పడకల ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్



ఆసుపత్రిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి గ్రామ శివారులో ఇటీవల ప్రారంభించిన వెయ్యి పడకల అసుపత్రిని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ బుధవా రం ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అసుపత్రిలో జనరల్ వైద్యం, మనోవిజ్ఞాన కన్సల్టెన్సీ, విద్యార్థుల డెమో గది, డివిఎల్ కన్సల్టెన్సీ, ఓపిడి నేత్ర, దంత వైద్యం, ఫార్మసీ సెంటర్, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. అసుపత్రికి వచ్చే వారికి మానవత దృక్పథంతో సేవలు అందించాలన్నారు. ప్రతి రోగికి సులభంగా తెలిసేవిధంగా హెల్ప్ డెస్క్ సిబ్బంది పని చేయాలన్నారు. అసుపత్రిలో 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ఒక సెకన్ కూడా కరెంటు పోకుండా చూడాలని విద్యుత్ ఎస్ఈని అదేశించారు. అసుపత్రి ఎప్పుడు పరిశుభ్రంగాగ ఉండేలా చూడాలన్నారు. అసుపత్రిలో నిర్మాణంలో ఉన్న మిగితా పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా పని చేయాలని అధికారులకు సూచించారు. అయన వెంట మెడికల్ కళాశాల డైరెక్టర్ విమలాథామస్, డిఎంఈ రమేష్‌రెడ్డి, టిఎస్ఎంఎస్ఐడిసి డిఈ విశ్వప్రసాద్, ఈఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్, మెడికల్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమభవన్ నెలకొల్పకుంటే నేతలను అడ్డుకుంటాం

### -ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్



మాట్లాడుతున్న నునావత్ మోహన్‌నాయక్

**హుస్నాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** హుస్నాబాద్ ప్రాంతంలోని గిరిజన తండాల్లో పలు సమస్యలతో సహవాసం చేస్తున్నా నాయకులు పట్టి ంచుకోకుండా ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి మోర్చా జిల్లాఅధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి చేయూత నిచ్చే మినీ గిరిజన సంక్షేమ కార్యాలయాన్ని హుస్నాబాద్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో సతీష్‌కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నా ఇంతవరకు గిరిజనభవన్‌ను ఏర్పాటు చేయకపోవడం దారుణమని అంటూ దీనివల్ల తమ ఆర్ధ్యదేవతలైన సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను తాము జరుపుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు బానోతు అనిల్‌నాయక,జిల్లా ప్రధానకార్యదర్శి లావుడ్యా రాజన్‌నాయక్, భూక్య పవన్, కళ్యాణ్, సాయిక్రిష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

### -బిజెపి జోనల్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభయ పటేల్

**మెదక్ అర్బన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** బీజేపీ కార్యాలయంలో బుధవారం మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, జిల్లా పదాధికారులు, రాష్ట్ర బాధ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి కర్ణాటక రాష్ట్రం నుంచి ఎమ్మెల్యే అబయ్ పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, పంజా విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, నందారెడ్డి, శ్రీనివాస్, మోర్చాల జిల్లా అధ్యక్షులు బెండ వీణ, ఉదయ్‌కుమార్, మల్లారెడ్డి, మండలాల అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఆకుల ప్రభాకర్, పోగుల రాజు, సంతోష్,చారి, రంజిత్‌రెడ్డి, శంకర్‌గౌడ్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రవాసిలో భాగంగా వచ్చిన జోనల్ ఇంచార్జి ఎమ్మెల్యే అభయ పటేల్ మాట్లాడుతూ బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఉన్న కమిటీని బలోపేతం చేస్తూ ప్రతి పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు తెలియజేస్తూ కేసీఆర్ వైఫల్యాలు, అదేవిధంగా కాంగ్రెస్ చేసిన మోసాలను తెలియజేయాలని నిర్దే శించారు. మెదక్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగర డం ఖాయమని, దానికి మీరందరూ కష్టపడి పని చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న అబయ్ పటేల్

# ముస్లింల ఖబ్రస్తాన్‌కు స్థలం కేటాయింపుపై నిరసన

### -రెడ్డి శ్మశానవాటిక పక్కన 15 గుంటల సర్కార్ భూమి




చౌదరిగూడలో రెడ్డి స్మశానవాటిక వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపిపి, వార్డుసభ్యులు, రెడ్డి సంఘం నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో 15 గుంటల ప్రభుత్వభూమి ముస్లీంల ఖబ్రసా ్థన్‌కు కేటాయించడ ంపై బిజెపి నాయకులు, రెడ్డి సంఘం సభ్యులు ఆందోళనకు దిగారు. అనురాగ్ విశ్వవిద్యాలయం రోడ్డు లోని ప్రభుత్వభూమి సర్వేనంబర్ 808లో రెడ్డి సంఘం స్మశానవాటికకు ఉండగా ఇక్కడే ముస్లీంల ఖబ్రస్థాన్‌కు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గత మే నెలలో 15 గుంటల భూమిని కేటాయించారు. బుధవారం జేసీబీతో ఈస్థలం చదును చేస్తుండగా బిజెపి నాయకులు, రెడ్డి సంఘం సభ్యులు చేరుకొని అడ్డుకున్నారు. ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి, సంఘం సభ్యులు ఇక్కడ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. హిందువుల (రెడ్డి సంఘం) స్మశానవాటికలో ముస్లీంలకు స్థలం కేటాయించడంతో గొడవలు జరిగే ఆస్కారముందని వారు పేర్కొన్నారు.

హిందువుల మనోభావాలకు భంగం కల్గేవిధంగా మంత్రి మల్లారెడ్డి, అధికారులు ఆలోచించకుండ స్థలం కేటాయించడం సరికాదని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, మాజీ వార్డుసభ్యులు పాలడుగు సురేందర్‌రెడ్డి, పసులాది నర్సింగ్‌రావు, చంద్రకాంత్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పులకంటి ధామోదర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జంగారెడ్డి, దావిద్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీమంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ

## కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

### మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ

అల్లాదుర్గం, అక్టోబర్ 11, ప్రభాతవార్త : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం అల్లాదుర్గం, అప్పాజిపల్లి, గొల్లకుంటతండా నుండి బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి వందలమంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా లేరని, కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకే విడతలో రైతు రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు శ్రీనివాస్, బాలకిషన్, మహేష్, మధు, కేశనాయక్ తదితరులున్నారు.

## బిజెపి నాయకులపై కేసు నమోదు సరికాదు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** తప్పు చేసిన వారిని వదిలేసి బిజెపి నాయకులపై పోలీసులు కేసు నమోదు చేయడం సరికాదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 3న సిద్దిపేటలో మనోహరాబాద్ రైలు మార్గాన్ని వర్చువల్‌గా ప్రధాని ప్రారంభిస్తున్న తరుణంలో వేలాది మంది ప్రజలు చూస్తుండగా మంత్రి హరీష్‌రావు ప్రధాని చిత్రపటం ఉన్న ఎల్ఈడీని కాలితో తన్నీ ఫ్లెక్సీలు చింపేపిస్తే కనీసం అక్కడున్న పోలీసులు అడ్డుకోలేదన్నారు. 24 గంటల్లో కేసు బుక్ చేస్తారని చూశామని పోలీసులు కేసు బుక్ చేయకపోవడంతో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వయంగా సీపీ కార్యాలయంలో కేసు బుక్ చేయాలని ఫిర్యాదు చేశారని అయినా ఇంత వరకు పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదుతో ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోపాటు జిల్లా బిజెపి అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డిలపై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు నిజానిజాలు గుర్తించి మంత్రిపై కేసు నమోదు చేయాలన్నారు. బిజెపి నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. సమావేశంలో కోడూరి నరేష్, కొత్తపల్లి వేణుగోపాల్, సత్యనారాయణ, బాదన్నగారి యాదవ్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**గజ్వేల్, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంచాలన్నారు. బాలిక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం బాలికలు, యువతులు వారి వారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరుగుతాయన్నారు. అనంతరం పోక్సో చట్టం లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టం, బాలల అక్రమ రవాణ చట్టం, బాల్య వివాహాలు, బృహన హత్యలు మొదలగు చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు దేశబోయిని నర్సింలు, ఎస్ఐ యాదగిరి, సెయింట్ జోసెఫ్ పాఠశాల హెచ్ఎం సిస్టర్ బ్రిడ్జిట్, ఉపాధ్యాయులు ఆరోగ్య, సుశీల, శ్రీదేవి, ఆరోగ్యమేరీ, పిఈటి నర్సింలు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహ్మాచారి, యామిని తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి.రఘురాం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** అడపిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి టి.రఘురాం అన్నారు. బాలికలను వేధింపులకు గురి చేస్తే కఠినమైన శిక్షకు గురికాక తప్పదన్నారు. ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో భరోసా, స్నేహిత, స్త్రీ శిశు సంక్షేమశాఖ, పలు స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో కలిసి సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాలికల పరిరక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలపై అవగాహన కల్పించేందుకు తరచూ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో అడపిల్లలను బరువుగా భావించి గర్భస్త్ర దశలోనే చిదిమి వేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. భ్రూణ హత్యల నివారణ, బాలికల పరిరక్షణ కోసం అనేక పటిష్టమైన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. బాలికలను బరువుగా కాకుండా బాధ్యతగా చూడాలని సూచించారు. బాల్య వివాహాలు ఎట్టి పరిస్థితుల్లో చేయొద్దన్నారు. అడపిల్లలు ఎక్కడైనా వేధింపులకు గురైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు మలింద్ కాంబ్లీ, శ్రావణి యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, భరోసా సెంటర్ సీఐ దుర్గా, శిశు సంక్షేమ శాఖ పిడి రాంగోపాల్, రాజలింగం, న్యాయవాదులు పత్రి ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న న్యాయమూర్తి

# నిరుద్యోగులతో చెలగాటం అడుతున్న సిఎం కేసిఆర్

### మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

నిరుద్యోగుల జీవితాలతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెలగాటం ఆడుతున్నారని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయ కర్త డాక్టర్ చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అర్జున్‌నాయక్ తండా, లచ్చునాయక్‌తండా, ఆనెగుంట, శేఖాపూర్, మల్చల్మా, హుగ్గెల్లి గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయని తెలిసే నోటిఫికేషన్ వేసినట్లు, ఎన్నికల కోడ్‌మూలంగా ఉద్యోగాలు ఆగాయని నిరుద్యోగులను మరోమారు మోసం చేసేందుకు కేసిఆర్ కుట్రలు పన్నారన్నారు. 1200 మంది యువకుల బలిదానాలతోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు. తండా వాసులకు నీళ్ళ,రోడ్లు తెప్పించే బాధ్యత తనదని హామీఇచ్చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అక్కడి నుంచే అధికారులకు ఫోన్ ద్వార వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను వెంటనే అమలు చేస్తామన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వ్యయప్రయాసలకు ఓర్చి కష్టించి పరీక్షలు రాస్తే లీకేజీలు, రద్దులతో దగపడ్డారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వల్‌రెడ్డి, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, జడ్పీటిసి నాగిశెట్టి, ఝరసంగం ఎంపిపి దేవిదాస్ వైస్ ఎంపిపి రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు మైనోద్దీన్, నరేష్‌గౌడ్, సుక్లావర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

## 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన వారిని అభినందించిన హెచ్ఎం,పిఇటి,టీచర్లు తదితరులు

శామీర్‌పేట, అక్టోబరు 11, ప్రభాతవార్త

67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పిఇటి జి.సత్తిరెడ్డి తెలిపారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 17బాలురలో ఒకరు ఎన్.రాజశేఖర్, అండర్ 17బాలికలలో జి.హారిక,ఏ.అఖిలలు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు జి.సత్తిరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ నెల 13నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు వనపర్తిలో జరుగనున్నట్లు ఆయన తెలిపారు. 12న గురువారం ఈ పోటీలకు విద్యార్థులు బయలు దేరనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఈ విద్యార్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరపున రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయిలోనూ మంచి ప్రతిభ చాటాలని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పిఇటి జి.సత్తిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో రాణించటం అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## ఎన్నికల నేరాల నిర్వహణపై సైబారాబాద్ అధికారులు, సిబ్బందికి శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ స్టీఫెన్ రవీంద్ర

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నేరాలు, మోడల్ ప్రవర్తనా నియమావళి, ఎన్నికల నిర్వహణపై సైబరాబాద్ అధికారులు, సిబ్బందికి బుధవారం శిక్షణా శిబిరం నిర్వహించారు. సైబరాబాద్ పరిమితుల్లో శాసనసభకు ఉచిత, నిష్పక్షపాత, భాగస్వామ్య, ప్రాప్యత, సమ్మిళిత, సురక్షితమైన ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని సిపి స్టీఫెన్ రవీంద్ర ఐపిఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్,సైబరాబాద్, అన్ని డిసిపిస్ పిలతో శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. సైబారాబాద్ పోలీస్ కమిష నరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏసిఎస్పి, ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ పోలీస్ సైబరాబాద్ కమిషనరేట్‌లోని పోలీస్ సిబ్బంది అంతా జూమ్ ద్వారా ఆన్‌లైన్‌లో సమావేశానికి హజరైయ్యారు. ఈ సందర్భంగా సీపీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ... ఈసిఐ, ఎన్నికల నేరాల ద్వారా జారీ చేయబ డిన మోడల్ ప్రవర్తన నియమావళి మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**ధారూర్ అక్టోబర్11,ప్రభాతవార్త :**

పేకాట ఆడుతున్న 7 మందిని పట్టుకున్నట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.ధారూర్ మండల పరిధిలోని తిమ్మ నగర్ గ్రామ సమీపంలో అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు.పేకాట స్థావరం వద్ద రూ.99వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### వినియోగదారులకు మరింత సేవలను అందించడమే లక్ష్యం

శామిర్‌పేట అక్టోబర్11,ప్రభాతవార్త : సింగపూర్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ హైదరాబాద్‌కు కార్యకలాపాలు ప్రారంభించి ఈ ఏడాదితో 20 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వేడుకలను ఆచరించుకోనుంది. ఈ మహత్తర సందర్భాన్ని పురస్కరించుకుని సింగపూర్ ఎయిర్‌లైన్స్ రెగ్యులేటరీ అనుమతులకు లోబడి హైదరాబాద్ సింగపూర్ సేవలను వారానికి ఏడు సార్లు నుంచి 12 సార్లు పెంచుతుంది.దీనితో రెండు నగరాల మధ్య రోజువారి ప్రయాణ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడంతో సంతోషిస్తున్నట్లు వెల్లడించింది.

### డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పర్స శ్యామ్‌రావు

**రామచంద్రాపురం, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ కమిటీ(డిసిసి) సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తెల్లాపూర్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు పర్స శ్యామ్‌రావును నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్ష రాలు తూర్పు నిర్మలజగ్గారెడ్డి అందచేశారు. శ్యామ్‌కు నియామకపత్రం అందించి శాలువా, పూలమాలలతో సత్కరించారు. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, దామోదర్ రాజనర్సింహా, తూర్పు జయ ప్రకాశ్‌రెడ్డి, నిర్మలజగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకర్గ ఇంచార్జి కాట శ్రీని వాస్‌గౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలి పారు. పదవికి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలపై కాంగ్రెస్ జండాలు ఎరిగేలా కృషి చేస్తానన్నారు.

### బహిరంగ హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా, సమస్త ప్రజానీకానికి తెలియజేయు విషయం ఏమనగా నా క్లైంట్ **శ్రీ నల్ల శ్రీనివాస్ గౌడ్ తండ్రి శ్రీ నల్ల యాదయ్య గౌడ్** గారి సూచన మేరకు ఈ దిగువ ప్రకటన జారీ చేయడమైనది. అది ఏమనగా శ్రీమతి A. లలితా వాణి W/o. రామ్‌కుమార్, అనాజిపురం గ్రామ నివాసిని. తన సొంత ఇల్లు ప్లాట్ నం.9, సర్వే నం.524 524, అనాజిపురం గ్రామంలోని RCC బిల్డింగ్‌ను 4.00.000=00 (అక్షరాల నాలుగు లక్షలకు) తాకట్టుపెట్టిన తేది: 13.10.2021 రోజున ఒక (Under Taking Letter)ను వ్రాసి ఇచ్చినది మరియు ఎప్పుడైన అసలు+వడ్డీ అడిగినచో వెంటనే చెల్లిస్తానని చెప్పి ఇవ్వకుండా అట్టి ప్లాట్ నెంబర్.9, సర్వే నం.524, 525ను ఇతరులకు అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నది అని తెలిసినది. పై ప్లాట్ విషయంలో శ్రీమతి A. లలితా వాణి W/o. రామ్‌కుమార్ గారితో ఏదైనా సేల్ డీడ్, మార్టిగేజ్ డీడ్, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేసుకొన్న చెల్లబడవు. మరియు నా క్లైంట్ శ్రీ నల్ల శ్రీనివాస్ గౌడ్ తండ్రి శ్రీ నల్ల యాదయ్య గౌడ్ గారు తీసుకొనే చట్టపరమైన చర్యలు (Civil) & (క్రిమినల్)కు మీరే పూర్తి బాధ్యత వహించవలెను. మరియు ఈ ప్లాట్ నం.9 మా స్వాధీనములో ఉన్నది అని తెలియజేస్తున్నాము.

**సం/- P. ఇందిరా రెడ్డి**
న్యాయవాది
ప్లాట్ నం.89, అబ్దుల్లాపూర్‌మెట్, న్యూ చైతన్య హైస్కూల్ దగ్గర, హయత్‌నగర్ (మం), రంగారెడ్డి జిల్లా-501505, తెలంగాణ. సెల్: 9948092138.

## కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు సంక్షేమ పథకాలు

### -ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి మీనాజ్



నూతన మైనార్టీసెల్ గ్రామ కమిటి సభ్యులతో కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ హయంలోనే మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందాయని ఏ బ్లాక్ ప్రధానకార్యదర్శి మీనాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ పెద్దేముల్ గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనార్టీ సెల్ గ్రామ కమిటి అధ్యక్షుడిగా షబ్బీర్, ఉపాధ్యాక్షులుగా మహ్మద్ నదీం, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షకీల్, గౌరవ సభ్యులుగా ఖాజమియ్యా, ముజీబ్, గాజుల షబ్బీర్‌లను నియమించారు. ఈ సందర్భంగా మీనాజ్, షబ్బీర్‌లు మాట్లాడుతూ మైనార్టీలకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్సే నని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షులు డి వై నర్సి ములు, సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎక్బాల్, ఆనందచారీ, సయ్యద్ నసీర్, రాంరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ కమిటీల్లో జోక్యం చేసుకోవద్దు

### న-మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబెర్

**పెద్దేముల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల కాంగ్రెస్‌పార్టీ మైనార్టీసెల్ కమిటిల్లో ఇతరులు జోక్యం చేసుకోవద్దని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబెర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు యండి.రియాజ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబెర్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా సోహెల్ అదేశాల మేరకు ఇంతకుముందే మండలంలోని మైనార్టీ సెల్ కమిటిలు పూర్తిచేసామని, త్వరలోనే వారికి నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. మైనార్టీ సెల్ కమిటిల నియమాక ప్రక్రియ మైనార్టీసెల్ మండల అధ్యక్షులకు సమాచారం లేకుండా నూతన మైనార్టీ కమిటిని ఏర్పాటు చేయడం తగదని, ఇప్పటికే అధిష్టానం ఆదేశాల మేరకు కమిటిలను పూర్తిచేసామని అన్నారు. తమకు తెలియకుండా పెద్దేముల్ మండల కేంద్రంలో నియమించిన కమిటి చెల్లుబాటు కాదని, మైనార్టీ డిపార్ట్‌మెంట్‌లో ఎవరు తలదూర్చవద్దని హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.

**తాండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని మనోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సుమారు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్లఓ చేరారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అమేర్ అబ్దుల్లా, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సంతోష్‌కుమార్, ఉద్యమ కారులు నాగేందర్, ఎండి బషీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత ఓపి వైద్య సేవలు

**తాండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :**
పలు రోగాలతో బాధపడుతున్న నిరుపేదల కోసం ఉచిత ఓపీ సేవలు అందిస్తున్నట్లు జమియతే ఉలేమా హింద్ ప్రతినిధి అబ్దుల్ రెహామాన్ అల్మర్ ఖాస్మీ తెలిపారు. జమియతే ఉలేమా హింద్, తాండూరు ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో తాండూరు పట్టణం రాయల్ కాంట సమీపంలో ఉన్న సమాజ సేవ కేంద్రం ద్వార ఈ సేవలను అందిస్తున్నట్లు అభుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాండూరులో 15 నుంచి 20మంది వైద్యులు వివిధ రకాల రోగాలకు సంబంధించి సేవలు అందిస్తున్నారని, వారి ద్వార నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేలా కృషి చేయడం జరుగుతుందని వివరించారు. తాండూరు పట్టణంలోని సమాజ సేవా కేంద్రంలో ప్రతి రోజు ఉదయం 10గటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9గంటల వరకు టోకెన్లు పొందవచ్చని తెలిపారు.

## మండల స్థాయి సమావేశం నిర్వహించిన ట్రైనీ కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న ట్రైన్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**ధారూర్ అక్టోబర్11,ప్రభాతవార్త :**
ధారూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యలయంలో మండల స్థాయి సమావేశాన్ని ట్రైనీ కలెక్టర్ నారాయణ్ అమిత్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉపాధి హామీ పని ద్వారా ప్రతి గ్రామానికి 50 మంది కూలీలతో హార్టికల్చర్ పనులు, నర్స రీ పనులు చేయించాలని అధికారులను సూచించారు. ఎన్నికల నియామావళికి అనుగుణంగా పోస్టర్లు, జెండాలు తొలగించాలని, ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, ఎపివో సురేష్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**వికారాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. రెండు రోజుల్లో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్రెడ్డిలు ఉన్నారు.



ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

# ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### -జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్, అక్టోబర్ 11ప్రభాతవార్త**
ఎన్నికల నియమావళి అన్ని రాజకీయ పార్టీల నాయకులు తూ, చాతప్పకుండా పాటించాలని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా అడిషనల్ కలెక్టర్, కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు. బుధవారం కొడంగల్ తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్‌లు, పోలీసు అధికారులు, వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ గురించి అడిషనల్ కలెక్టర్ వివరించారు. ఎన్నికల కోడ్‌ను పాటించని పక్షంలో అభ్యర్థులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే సమావేశాల్లో కుర్చీలు, భోజనాలు, డీజేలు, జెండాలు, వాల్ పోస్టర్‌లు ఇలా ప్రతి దానికి లెక్క చేసేందుకు ప్రత్యేక బృంధాలు తిరుగుతుందని తెలిపారు. నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి ఎన్నికలకు ఒక రోజు ముందుగానే బ్యాంకులో ఖాతా తెరిచి ఆ ఖాతా ద్వారా ఎన్నికల ఖర్చు నిర్వహణ కొనసాగించాలన్నారు. నామినేషన్ వేసే సమయంలో వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపి నామినేషన్‌కు రావాలని తెలిపారు. 16 ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల నిఘా ఉంటుందన్నారు. ప్రతి చెక్‌పోస్టు దగ్గర కేంద్ర ప్రత్యేక బలగాలతో నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల తహశీల్దార్‌లు వెంకటేష్, బి. విజయ్‌కుమార్, ఆనంద్‌రావు, సి. విజయ్‌కుమార్‌లతో పాటు ఎస్సైలు భరత్‌రెడ్డి, శంకర్, రమేష్‌కుమార్, రెవెన్యూ అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకుల దృశ్యం

**తాండూరు టౌన్ అక్టోబర్11,ప్రభాతవార్త :**
రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దేశ ప్రజల దృష్టి సిఎం కెసిఆర్ వైపు మళ్లిందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరులోని ఆయన నివాసంలో అంతారం గ్రామానికి చెందిన దాదాపు 100మందికి పైగా ఎమ్మెల్యే సమక్షంలో సర్పంచ్ రాములు, యువ నాయకులు చల్లా శ్రీను ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ చేరారు. వారందరికి గులాభీ కండువా కిప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారాక్ , మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలనను సిఎం కెసిఆర్ అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ భారీ మోజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు

### -దగాకోరు బీఆర్ఎస్‌కు విఆర్ఎస్ తప్పదు
### -ఆరు గ్యారంటీలతో అధికారంలోకి రావడం ఖాయం
### -డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ బి,మనోహర్‌రెడ్డి

**యాలాల అక్టోబరు 11,ప్రభాతవార్త :**
కల్లబొల్లి మాటలు, అమలు కాని హామీలతో మరోసారి గద్దెనెక్కేందుకు చూస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులనుప్రజలు నమ్మే స్థితిలో లేరని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం ఖయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బుదవారం ఆయన యాలాల మండలంలోని జుంటుపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, భీమయ్యలతో కలిసి ఆరు గ్యారంటీ స్కీంలను ఇంటింటాప్రచారం చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కేవలం ఓటు బ్యాంకు కోసం పథకాలు ప్రవేశ పెట్టిన టిఆర్ఎస్‌ను ప్రజలు పాతరా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దళితబంధు, గృహలక్ష్మీ, బిసి బంధు అంటూ ఊరికి ఒక్కరికే ఇవ్వడం మొత్తం గ్రామానికి, మండలానికి, జిల్లాకు, రాష్ట్రం మొత్తంలబ్దిదారులకు ఇస్తున్నట్లు గ్లోబల్ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఒక్కరికి ఇచ్చి ఊరందరికి ఇచ్చినట్లు ఊదరకొట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రైతుబంధు, రైతు భీమా ప్రవేశపెట్టిన తెలంగాణ సర్కార్ మరో పక్క రైతులకు ఎరువులు ఇతర సబ్సిడీలను ఎత్తెసి రైతన్నల నడ్డి విరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ కెసిఆర్‌కే దక్కుతోందన్నారు. కెసిఆర్ పాలనలో కనీసం ఒక్క ఉద్యోగ నోటిఫకేషన్ వెలువడక పోవడం ఓ చరిత్ర అన్నారు. అసమర్ధ పాలనలో వెలువడిన నోటిఫికేషన్‌లు కూడా రద్దు అయ్యాయని ఆయన వివరించారు. ధరణితో చిన్న సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత అమలు చేయకుండా మేసం చేసిన టిఆర్ఎస్‌ను ప్రజలు పాతాళంలోకి పంపేందుకు సిద్ధంగా ఉన్నాని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. నీళ్ల, నియామకాలు, నిధుల కోసం తెచ్చుకున్న తెలంగాణలో భాగుపడింది ఆ పార్టీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలేనని, అంతకు మించి ముఖ్యమంత్రి కుటింభికులేనని ఆయన ఆరోపించారు. పార్టీని పనంగా పెట్టి కాంగ్రేస్ తెలంగాణను ఇచ్చిందని ఆయనగుర్తు చేశారు. కాంగ్రేస్ పార్టీ గుర్తుతో గెలిచి పార్టీకి నమ్మక ద్రోహం చేసిని వ్యక్తులను ఇంటికి పంపించే వరకూ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలులపునిచ్చారు. అంతకు ముందు ఆయన నేతలతో కలిసి జుంటుపల్లి శ్రీసీతారాంచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

# సి-విజిల్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలి

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
సి విజిల్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వ్‌లైన్ బృంధం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఫ్లైయింగ్ స్కాడ్స్, స్టాటిక్ సర్వలెన్స్ టీమ్ అధికారులు వారి విధుల గురించి పూర్తిగా తెల్సుకోవలని తెలిపారు. సి విజిల్ యాప్ పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ఎలెక్షన్ సంబందిత ఏమైనా ఫిర్యాదులు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని అన్నారు. ప్రతి ఒక్క అసెంబ్లి నియోజక వర్గంలో 3 వరకు ఫ్లైయింగ్ స్కాడ్స్ ఉంటాయని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబందించిన అన్నీ విషయాలు టీమ్ అధికారులు తెలుసుకోవాలని సూచించారు. జిల్లాలో డబ్బులు, మద్యం అక్రమ రవాణా, బంగారం, వెండి, ఇతర గిఫ్ట్ వస్తులపైనా ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణిల పైన ఫిర్యాది రాగానే టీమ్ అధికారులు వెంటనే అట్టి ప్రాంతాలకు వెళ్ళి ఆధారాలు సేకరించాలని పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్కాడ్, స్టాటిక్ సర్వలెన్స్ టీమ్ లో పని చేసే పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, ఎలెక్షన్ సెల్ అధికారులతో జిల్లాలో ఉన్నటువంటి కంట్రోల్ రూమ్ అధికారులతో, ఇతర అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఎస్పీ తెలిపారు.

# బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తాం

### -టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తామని టీపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఇబ్రహింపట్నం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలు నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించిన దాదాపు 313 బూత్‌లకు టీపిసిసి ఉపాధ్యక్షులు ఇబ్రహింపట్నం ముద్దు బిడ్డ మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద అంబర్ పేట ఔటర్‌రింగురోడ్డు సమీపంలో తారా కన్వెన్షన్ సెంటర్లో బూత్ స్థాయి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలోని ఎంపిక చేయబడ్డ బూత్ స్థాయి కమిటీ సభ్యులు హాజరైయ్యారు. టిపిసిసి ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్ రెడ్డి, టిపిసిసి బూత్ ఎస్ రోల్ ట్రైనింగ్ కమిటీ కన్వీనర్ పవన్ హజారై బూత్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో బూత్ స్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్ ప్రచార వ్యూవం.. ఓటర్ల కలయిక.. పార్టీ పటిష్టత... సోషల్ మీడియా తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ జెండాను భుజానమోస్తున్న ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని తెలియజేశారు రాబోయే ఎన్నికలు చాలా కీలకమని, అదిరాక బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకొని దొడ్డిదారిన గెలవాలని ప్రయత్నం చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాల్సి న బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలను మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రజలతో మమేకమై బాధ్యత కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. 45 రోజుల సమయంలో పార్టీ కార్యకర్తలు పూర్తి సమయం ఇచ్చి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం అందరం కష్టపడదామని, ప్రతి కార్యకర్త కష్టసుఖాలను నేను దగ్గరుండి చూసుకుంటానని తెలిపారు. త్వరలో నియోజకవర్గ కమిటీ ఏర్పాటు చేసి అందరితో చర్చించి ప్రతి కుటుంబాన్ని కలుస్తామని, ప్రతి గడప తొక్కుతానని, ప్రతితండా, గ్రామం తిరుగుతానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల మున్సిపల్ నాయకులతో పాటు కాంగ్రెస్ బ్లాక్ మండల, మున్సిపల్ అధ్యక్షులు, ఎంపిపిలు, జడ్పిటిసి సభ్యులు, మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఉపాధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్స్, వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ల ,గ్రామాల బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**మొయినాబాద్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**
చిలుకూరు చెరువులో అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఒక యువకుడికి సంబంధించిన ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు మొయినాబాద్ పోలీసులు తెలిపారు. మండలంలోని సజ్జన్నపల్లి గ్రామానికి చెందిన వడ్డే కుమార్ (28) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఈ నెల 10వ తేదీన బయటకు తాను చేసుకునే పని నిమిత్తం బయటకు వెళ్లిన వ్యక్తి రాత్రి వరకు ఇంటికి రాలేదు. బుధవారం కూడా ఉదయం వరకు రాకపోవడంతో అతని ఆందోళన పడింది. ఈలోగా కుమార్ మృత దేహం చిలుకూరు చెరువులో ఉందని తల్లి వడ్డే జంగమ్మకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన వెళ్లిన ఆమె తన కొడుకే అని నిర్ధారించుకుంది. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృత దేహాన్ని పోస్టుమార్టంకి పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన కుమారుడికి మద్యం సేవించే అలవాటు ఉందని, ఆ మేరకు అతిగా మ ద్యం సేవించి ప్రమాద వశాత్తు చెరువులో పడి ఉండవచ్చునని ఫిర్యాదులో పేర్కొందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ బాలికల దినోత్సవం

### -చట్టాలపై వివరించిన మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీరామ్

**కొడంగల్, అక్టోబర్ 11ప్రభాతవార్త**
ప్రపంచ బాలికల దినోత్స వం సందర్భంగా బుధవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు స్థానిక మున్సిఫ్ కోర్టు ప్రథమ శ్రేణీ న్యాయమూర్తి శ్రీరామ్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో బాల్య వివాహాలు, అక్కడక్కడా జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహలు చట్టరీత్యా నేరం అని బాల్య వివాహాలను జరిపించినా, ప్రోత్స హించినా నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుంటూ తల్లిదం డ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోబార్ అసోసియోషన్ అధ్యక్షులు వెంకటయ్య, ఎంఈఓ రాంరెడ్డి, న్యాయవాదులు బస్వరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



తాళ్లపల్లిలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తాళ్లపల్లి సర్పంచ్ సమ్మి పెంటయ్య అన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం తాళ్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 264మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 26మందికి ఆపరేషన్ కోసం రెఫర్ చేయారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీగా బర్క కృష్ణ యాదవ్



నియామక పత్రాన్ని అందుకుంటున్న బర్క కృష్ణయాదవ్

**షాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
బీఎస్పీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీగా బర్క కృష్ణయాదవ్‌ను నియమించారు. ఈమేరకు బుధవారం నగరంలోని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బర్క కృష్ణయాదవ్ మాట్లాడుతూ.... బహుజన రాజ్యం కోసం బహుజన రాజ్యమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బీఎస్పీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌ార్య, నాయకులు శైలజ, శ్రీశైలం, సందీప్, మధు, రఘు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**
మండలంలోని మాల్ 33/11 కెవి సబ్‌స్టేషన్ -1, 2, మంథన్‌గౌరెల్లి, నల్లవెల్లి 33/11 కెవి సబ్‌స్టేషన్ల పరిధిలోని మాల్, నల్లవెల్లి, నల్లవెల్లి తండా, మంథన్‌గౌరెల్లి, భానుతండా, కెసి తండా, నుసావత్ తండా, తమ్మలోనిగూడ, చింతపట్ల, కిషన్‌పల్లి, కొత్తపల్లి, తక్కల్లపల్లి గ్రామాల్లో ఫీడర్ మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపడుతున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్ తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ప్రతిభా పురస్కారాలకు ధరఖాస్తు చేసుకోవాలి

**కొడంగల్, అక్టోబర్ 11ప్రభాతవార్త**
మున్నూర్‌కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు అద్వర్యంలో అందించే ప్రతిభా పురస్కారాలకు అర్హులైన మున్నూర్‌కాపు విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ట్రస్టు బోర్డు చెర్మెన్ ఎం. ఆర్ వెంకట్‌రావు, మున్నూర్‌కాపు సంఘం నాయకులు అర్గె అనంతప్రసాద్, కానుకుర్తి రమేష్, బొంకురు నరేష్‌లు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతు మున్నూర్‌కాపుల విద్యాబివృద్ధి నిమిత్తం ట్రస్టు బోర్డు గత 59 సంవత్సరాలుగా కృసి చేస్తున్న దని అన్నారు. అందులో భాగంగా 2022-23లో ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో 90శాతం అపైబడి మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్ధి, విద్యార్థినిలకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. నవంబర్ 4వ తేదీలోపు అర్హులైన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఉప్పల వెంకటేష్‌కు శుభాకాంక్షలు వెల్లువ



**తలకొండపల్లి అక్టోబర్11,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు చిన్న మోహన్ రెడ్డి, రాంపూర్ గ్రామ హనుమాన్ దేవాలయం చైర్మన్ జానయ్య ,హనుమాన్ దేవాలయ మాజీ వైస్ చైర్మన్ సప్పిడి ఆంజనేయులు ,వకీర షర్పు రుక్మద్దీన్, బాలరాజ్, బిఆర్ఎస్ యువనాయకులు బోదాస్ నరసింహ కుమార్, పోలే నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం గడ్డమీది తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్, యువకులు గదీష్, అమ్రు, హెంలాల్, కొండల్, మోహన్, జగన్‌లతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం